# వ్యాసలోహిత

## ప్రాచీన తెలుగు సాహిత్య పరిశోధనా వ్యాసాలు

డా. జడా సుబ్బారావు

M.A., M.Phil., Ph.D.

## వ్యాసవిషయ సూచిక                                                          పుట సంఖ్య


1. తెలుగు కావ్యవ్యాఖ్యానాలు సిపి బ్రౌన్ కృషి 4–12
2. విజయవిలాస వ్యాఖ్యలు విశేషాలు 13–27
3. కావ్యవ్యాఖ్యానాలు కఠిన పదాలకు కఠిన అర్థాలు 28–37
4. శృంగారనైషధ సర్వంకషావ్యాఖ్య వేదంవారి వ్యాఖ్యాన కౌశలం 38–43
5. ప్రాచీన సాహిత్యం బోధనావశ్యకత 44–50
6. విజయవిలాసం గంగానదీ వైశిష్ట్య చిత్రణ 51–57
7. విజయవిలాసం సామెతల ప్రయోగం 58–68
8. ఆంగ్లవ్యాఖ్యానాలు ఆరంభదశ 69–83
9. చేమకూర స్త్రీ విశేషణాలు 84–89
10. విష్ణుచిత్తీయము వైష్ణవభక్తి నిరూపణము 90–102
11. కావ్యవ్యాఖ్యలు భాషాభివృద్ధి 103–119
12. విజయవిలాస కావ్యనాయికలు 120–128
13. శృంగారనైషధ వ్యాఖ్యలు – విశేషాలు 129–137


★★★

# 1. తెలుగుకావ్య వ్యాఖ్యానాలు – సి.పి. బ్రౌన్ కృషి

1. పరిచయం:

భారతదేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన ఆంగ్లేయులు వ్యాపారం కోసమే మనదేశం వచ్చినా స్థానికుల భాషా సాహిత్యాలను, సంస్కృతీ సంప్ర దాయాలను అర్థం చేసుకోకుండా వారితో వ్యవహరించడం కష్టమని భావిం చడమే కాకుండా తెలుగు భాషాసాహిత్యాల అధ్యయనంలో, పరిశోధ నలో ప్రత్యేక కృషి చేశారు. ఈ విధంగా భారతదేశం వచ్చి ఇక్కడి భాషలను నేర్చుకుని పరిపాలన సాగించిన పాశ్చాత్యులను మూడు తెగలుగా విభజిం పవచ్చని తెలియజేశారు కొత్తపల్లి వీరభద్రరావుగారు. ఇందులో మొదటితెగ వారు క్రైస్తవమత వ్యాప్తికోసం భారతీయభాషలు నేర్చుకున్నవారు. రెండవ తెగవారు ఉద్యోగబాధ్యతల కోసమే భాషలను నేర్చుకుని కేవలం వ్యవహారిక జ్ఞానంతోనే తృప్తిపడినవారు. ఇక మూడవతెగ వారు భాషలు నేర్చుకోవడం తోనే తృప్తిపడక తాము నేర్చుకున్న భాషల అభివృద్ధికి యావచ్ఛక్తిని ఉప యోగించి కృషిచేసినవారు.

ఎంతోమంది ఆంగ్లేయులు పరిపాలన చేసినా కొద్దిమంది మాత్రమే వాళ్ళ కృషివల్ల చరిత్రలో మిగిలి పోయారు. అటువంటి గొప్పవ్యక్తులలో సి.పి.బ్రౌన్ అగ్రగణ్యుడు. ఎందుకంటే పఠన పఠనాదులకు దూరమైన ప్రాచీనకావ్యాలను, ప్రబంధాలను పరిష్కరింపజేసి వ్యాఖ్యానాలతో ప్రకటింప జేశాడు. తెలుగు భాషా సాహిత్యాలు క్షీణదశకు వచ్చాయని భావించి ఎంతో మంది పండితులను తనవద్ద నియమించుకుని గ్రంథ పరిష్కరణలు, వ్యాఖ్యా నాలు రాయించాడు. అంతేకాక వ్యాకరణాలు, నిఘంటువులు తయారు చేయించడం మొదలగు కార్యకలాపాల ద్వారా తెలుగుభాషకు నూతన

# 2. విజయవిలాస వ్యాఖ్యలు – విశేషాలు

1. విజయవిలాసం – పరిచయం:

తెలుగు సరస్వతికి అపూర్వ అలంకారంగా భావించబడుతున్న ప్రబంధం చేమకూర వేంకటకవి రచించిన విజయవిలాస కావ్యం. విజయుడు ప్రౌఢయైన ఉలూచిని, ముగ్ధయైన చిత్రాంగదను, మధ్యనాయిక అయిన సుభద్రను వివాహం చేసుకుని సాగించిన విలాసం మూడు ఆశ్వాసాలలో వర్ణించబడిన ప్రబంధం విజయవిలాసం. విజయవిలాసం క్రీ.శ. 1614–33మధ్యకాలంలో తంజావూరును పాలించిన రఘునాథ రాయలకు అంకితం చేయబడింది. మనోహరమైన వర్ణనలు, మధురగంభీర భావాలు, మాటఒడుపులు, విరుపులు, చక్కని శబ్దాలంకారాలు, జాతీ యాలు, జాతివార్తా చమత్కారాలు మొదలగు అనేక విశేషాలతో చక్కగా మలచబడిన ప్రబంధం విజయ విలాసం. అందుకే కందుకూరివారు 'అచ్చతెలుగు పదాలను పొందికగా గూర్చి కవిత్వం చెప్పే నేర్పు ఈ కవికు కుదిరినట్లుగా మరొక కవికి కుదరదని చెప్పడం అతిశయోక్తి కాదు. అందుచేతనే పింగళి సూరన ప్రభావతీ ప్రద్యుమ్నం తర్వాత విజయ విలాసమే తెలుగులో శ్లాఘ్యకావ్యముగా ఉంది. జాతీయాది చమత్కృతిని బట్టి విజయవిలాసమే శ్లాఘ్యతర మయినదని అనేకులభిప్రాయపడుచున్నారు' అంటూ విజయ విలాస కావ్యాన్ని ప్రశంసించారు.

2. విజయవిలాసం – చేమకూర వేంకటకవి

"ప్రతిపద్యమునందు చమ
త్కృతి గలుగం జెప్ప నేర్తు వెల్లెడ బెళుకౌ
కృతి వింటి మపారముగా

# 3. కావ్య వ్యాఖ్యలు: కఠిన పదాలకు కఠిన అర్థాలు

1. ఉపోద్ఘాతం:

భాష నిరంతర ప్రవాహం. జీవనదిలా సాగిపోయే భాష కాల క్రమంలో అనేక మార్పుల్ని, చేర్పుల్ని తనలో లీనం చేసుకుంటుందనేది అందరూ అంగీకరించే విషయమే. ఒకకాలంలో ఒక పదానికి వున్న అర్థం మరో కాలంలో మరో అర్థంతో చలామణిలో ఉండడం కూడా మనకు తెలిసిందే. ప్రారంభంలో పురాణాలకీ, కావ్యాలకీ ఇంకా ఇతర గ్రంథాలకీ చేసిన అర్థవివరణాది రచనలన్నీ వ్యాఖ్యానాలుగా పరిగణించేవారు. అందుకే విమర్శ, భాషాంతరీకరణల తర్వాత సాహిత్యాభి వృద్ధిలో కీలక పాత్ర వహించేది వ్యాఖ్యానం అని చెప్పారు మన పూర్వులు. మనకున్న ప్రాచీన సాహిత్యమంతా ప్రారంభంనుండీ పద్యమయమే. పద్యమయమైన సాహిత్యాన్ని అర్థంచేసుకోవడం అందరికీ అర్థంకాదు. వాటిని ఆయా కావ్యా లపై వచ్చిన వ్యాఖ్యానాలు చదివి వాటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తారు పాఠకులు. పదవిభాగం, పదాలకు అర్థంచెప్పడం, కావ్యంలోని అలంకారాలను సమన్వయించడం, సమాస పదాలకు విగ్రహ వాక్యాలు రాయడం, కావ్యంలోని అలంకారాలను తెలియజెప్పడం అనే పంచలక్షణాలను తనలో ఇముడ్చుకున్న వ్యాఖ్యానాలు చాలావరకు కావ్యా లను అర్థం చేసుకోవడంలో సహకరిస్తున్నాయి.

2. వ్యాస ఉద్దేశ్యం:

ఒక కావ్యాన్ని అర్థం చేసుకోవడం అనే వ్యాపారాన్ని తనకున్న ప్రతిభా పాండిత్యాల ద్వారా వివరించి విశదీకరించేవాడు వ్యాఖ్యాత. "కవితా రసనైపుణ్యం వాఖ్యాతా వేత్తి నో కవి:" అన్నట్లు కావ్యరస నైపుణ్యం కవికంటే

## 4. శృంగారనైషధ సర్వంకషవ్యాఖ్య–వేదంవారి వ్యాఖ్యాన కౌశలం

శృంగారనైషధం పఠనపాఠన వ్యవహారంలో బహువ్యాప్తి కలది. నలదమయంతుల పరిణయ వృత్తాంతాన్ని ఇరవైరెండు సర్గలలో అత్యద్భుత వర్ణనాచాతుర్యంతో నారికేళపాకంలో సూక్తివైచిత్రితో శ్రీహర్షుడు రచించగా, అంతే పాండిత్య ప్రతిభలతో శ్రీనాథుడు శృంగారనైషధాన్ని రచించాడు. ఆనంద ముద్రణాలయమువారు ప్రచురించిన కేతవరపు వేంకటశాస్త్రి గూఢార్థ ప్రకాశినీ వ్యాఖ్య ఉన్నా నేటివరకు శృంగారనైషధానికి అజరామ రంగా వెలుగొందుతున్న వ్యాఖ్యానం వేదం వేంకటరాయ శాస్త్రిగారి 'సర్వం కషావ్యాఖ్య'. మల్లినాథసూరి 'జీవాతువు' వ్యాఖ్యానాన్ని ఆదర్శంగా తీసుకుని 'సర్వంకషా' వ్యాఖ్యానం రాసి 'ఆంధ్రమల్లినాథులు'గా కీర్తింప బడ్డారు వేదం వేంకటరాయశాస్త్రిగారు.

'సర్వంకషా' వ్యాఖ్యను రాసిన వేదంవారు ప్రధానంగా గ్రాంథిక వాది. శృంగార నైషధానికి పూర్వవ్యాఖ్యలు లేవు. అందుకేత సంస్కృతంలోని మల్లినాథసూరి 'జీవాతువు'ను అనుసరించినట్లు స్వయంగా వేదంవారే ఒక సందర్భంలో చెప్పుకున్నారు. వేదంవారి సర్వంకషావ్యాఖ్యలో ఈ కింది లక్షణాలు ప్రముఖంగా మనకు కనిపిస్తాయి.

1. అవసరమైనచోట అర్థనిర్ణయానికి నిఘంటువచనాలు ప్రమాణంగా ఇవ్వడం
2. శబ్దసాధుత్వ నిర్ణయానికి వ్యాకరణ విషయాలు వివరించడం
3. అలంకార నిర్ణయాన్ని సప్రమాణంగా చర్చించి నిర్ధారించడం
4. ఏ విశేషాంశం వచ్చినా దానికి సరియైన ప్రమాణం ఆయా గ్రంథాల

★★★

# 5. ప్రాచీన సాహిత్యం బోధనావశ్యకత

ఉపోద్ఘాతం:

11వ శతాబ్దంలో వచ్చిన నన్నయ మహాభారతం 'ప్రపంచంలో ఉన్నదంతా ఇందులో ఉంది, ఇందులో లేనిదేదీ ప్రపంచంలో లేదు' అంటూ దాదాపు జనజీవనానికి సంబంధించిన అన్ని అంశాలనూ మహాభారతం నిక్షిప్తం చేసి ఆధునిక మహేతిహాసంగా గణుతికెక్కింది. కేవలం కథగానే మహాభారతం పరిశీలించడం కాదుగానీ అందులోని పాత్ర చిత్రణ, ఆయా పాత్రల మనస్తత్వ చిత్రణ నాటికీ నేటికీ వన్నెతగ్గని వాటి ఔన్నత్యం, ఔచిత్యం మనకు కళ్ళముందు కదులుతాయి. మనం ఎలా నడుచుకోవాలో, ఇతరులతో ఎలా వ్యవహరించాలో, పెద్దలను ఎలా గౌరవించాలో, మనల్ని మనం సంస్కరించుకుంటూనే మన చుట్టూ ఉన్న సమాజాన్ని ఎలా సంస్కరించాలో మనకు మహాభారతం నేర్పుతుంది. ఆ మాటకొస్తే తెలుగుభాషలో మనకు లభించే ప్రాచీన సాహిత్యం అంటే అది మహాభారత, రామాయణ, భాగవతాలైనా లేక శతకసాహిత్యమైనా అంతా దాదాపుగా మనుష్యుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేసేదే అని చెప్పడం అతిశయోక్తి కాదు.

ప్రాచీనసాహిత్యం బోధనా విధానం:

ప్రాచీనసాహిత్యమంతా దాదాపుగా పద్యమయం, గద్యమయంగానూ మనకు కనిపిస్తుంది. పద్యాన్ని ఒక విశిష్టమైన సాహిత్య ప్రక్రియగా మన పూర్వకవులు తీర్చిదిద్దారు. ఎలాంటి సన్నివేశాన్ని వర్ణించడానికైనా, సందర్భానికి అనుగుణంగా పాత్రల మనస్తత్వాల్ని వ్యక్తపర్చడానికైనా ప్రాచీన

# 6. విజయవిలాసం – గంగానదీ వైశిష్ట్య చిత్రణ

ఉపోద్ఘాతం:

భారతదేశం అనేక నదులకూ, తీర్థాలకూ ఆలవాలం. మనది వేదభూమి, కర్మభూమి కనుక చేసే ప్రతీ పనిలోనూ దైవత్వాన్ని దర్శించడం, చెట్టుకో పుట్టకో దివ్యత్వాన్ని ఆపాదించడం మన అనుభవంలో ఉన్న అతి సర్వసాధారణ మైన విషయం.  నీరు మనిషికి జీవనాధారం. పుట్టినప్పటి నుండీ మట్టిలో కలిసేంతవరకూ మానవుని జీవిత ప్రస్థానమంతా నీటితోనే ముడిపడి ఉంది. అందుకే మన జీవనానికే కాకుండా అమితమైన భక్తి తత్పరతను కలిగించే దివ్యత్వం కూడా నీటికి ఆపాదించబడింది. ప్రస్తుతం కృష్ణానదీ పుష్కరాల సందర్భంలో మరొక్కసారి నదీ ప్రాశస్త్యాన్ని  తెలుసు కోవడం ఎంతో అవసరం. పుణ్యనదులలో భక్తిశ్రద్ధలతో విశ్వాసంలో స్నానం చేయడం వల్ల ఎన్నో పుణ్యాలు  కలుగుతాయని తద్వారా నదులు ఆత్మతత్వాన్ని ప్రసాదిస్తాయనీ మన నమ్మకం.  అందుకే పన్నెండేళ్ళకోసారి వచ్చే పుష్కరాల కోసం ఎంతో ఆతృతతో భక్తకోటి వేచిచూస్తుంటుంది. గంగాతీరంలో దానం చేయడం వల్ల మానవుడు పరిపూర్ణు డౌతాడని ఋగ్వేదం చెప్తోంది. అందుకే వేద ఋషులు త్రికరణశుద్ధిగా జలదేవతను ప్రార్థించిన ఈ క్రింది మంత్రం ఎంతో ప్రసిద్ధి చెందింది.

గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి
నర్మదే సింధుకావేరి జలే స్మిన్ సన్నిధం కురు

అనగా 'దివ్యములైన ఈ జలాలు మంగళకరములైన మా అభీష్టాలను తీర్చునుగాక! మాకు త్రాగుటకు అనువైన నీటిని ఇచ్చుగాక!

# 7. విజయవిలాసం – సామెతల ప్రయోగం

1. పరిచయం:

తెలుగుభాషకు విశిష్ట అలంకారాలు సామెతలు. అర్థవంతంగానూ, ఔచిత్యవంతంగానూ ప్రయోగించిన సామెతలు అన్ని కాలాలలోనూ పఠనీయమే. సంభాషణలకు వన్నెపెడుతూ నిత్య వ్యవహారంలో నిత్యనూతనంగా పరిమళిస్తుంటాయి సామెతలు. మనం మాట్లాడే మాటలకు సామెతల సువాసనలు అద్దితే ఆ మధురిమలను చెప్పడానికి మాటలు చాలవు. చల్లగాలిలా ఆహ్లాదాన్ని పంచగలవు, సహనం కోల్పోయినపుడు హాస్య చతురతనూ నింపగలవు సామెతలు. అందుకే ప్రాచీన కవులు సామెతలను వినూత్న రీతిలో ప్రయోగించి తమ కావ్యాలను పరిపుష్టం చేశారు. కావ్యాలను ఏ సందర్భంలో మనం చదివినా సామెతల ప్రయోగాల ఔచిత్యంలో ఆయా కవులు చూపించిన నేర్పు మనకు ఆశ్చర్యాన్ని, ఆసక్తినీ కలిగిస్తాయి.

2. చేమకూర వేంకటకవి:

"ప్రతిపద్యమునందు చమ
త్కృతి గలుగం జెప్ప నేర్తు వెల్లెడ బెళుకా
కృతి వింటి మపారముగా
క్షితిలో నీ మార్గమెవరికిన్ రాదు సుమీ"

అంటూ కవీ, పండితుడూ అయిన రఘునాథనాయకుని చేత కొనియాడబడిన సుప్రసిద్ధకవి, రాయల అనంతరకాలంలోని కవుల్లో

శ్రీవత్స ప్రచురణలు, హైదరాబాద్.

★★★

# 8. ఆంగ్లవ్యాఖ్యానాలు – ఆరంభదశ

## ఆంగ్లంలో వ్యాఖ్యానం – పరిచయం

కావ్యాన్ని అర్థమయ్యేలా వివరించే ప్రక్రియ వ్యాఖ్యానం. ఆంగ్లంలో వ్యాఖ్యానశబ్దానికి సందర్భానుసార పర్యాయపదాలుగా ఆప్టే మహాశయుడు communicate, narration, lecture, explanation, expositi on, interpretation, commentary మొదలైన శబ్దాలను పేర్కొన్నాడు. అయితే తెలుగుసాహిత్యంలో మనకు వినిపించే వ్యాఖ్యానం అనే పదం ఆంగ్లంలోని interpretation, hermeneutics అనే పదాలకు సమానార్థకంగా వాడబడుతోంది.

Hermeneutics అనే పదం ప్రారంభంలో మతపరిధిలో బైబిలుకు సంబంధించిన అంశాలను మాత్రమే వ్యాఖ్యానించే స్థాయిలోనే ఉండేది. అందుకే Richard E Palmer చెప్పిన ఈ క్రింది వివరణ ద్వారా గ్రహించ వచ్చు. "The study of the methodological principles of interpretation and explanations specific – the study of the general principles of biblical interpretation" (Richard E Palmer). కానీ కాలక్రమేణా 19, 20 శతాబ్దాలు గడిచేసరికి ఈ వ్యాఖ్యాన పరిధి, లక్ష్యం బైబిలులో ఉన్న అంశాల పరిధి నుంచి బయటికి వచ్చి సమకాలీన సమాజంలో ఉన్న అంశాలు, రచనల

## 9. చేమకూర స్త్రీ విశేషణాలు

కావ్యం అనేది కేవలం కీర్తి కోసం, ధనంకోసం, వ్యవహార జ్ఞానం కోసం, అశుభ నివృత్తికోసం, ఉత్కృష్ట సుఖాల కోసం మాత్రమే కాదు. ఇందులో కీర్తి, ధనం అనేవి కావ్యకర్తకు కావ్య నిర్మాణం ద్వారా లభిస్తే, వ్యవహార జ్ఞానం మాత్రం తప్పనిసరిగా కావ్యం ద్వారా పాఠకునికి మాత్రమే కలిగేది. అందుకే 'సద్య: పరనిర్వృతయే' అనగా 'చదివిన లేక వినినం తనే కలిగే పరమానందం కొరకు' అని కావ్య ప్రయోజనం చెప్పబడింది.

తాము చూసిన దృశ్యాన్నో, విన్న విషయాన్నో కవిత్వంలోనో కావ్యంలోనో తనివితీరా వర్ణించి తృప్తి పడడం కవులకు పరిపాటి. స్వభావోక్తిగా మొదలైన అలంకారం కాస్తా చివరికి వెళ్ళేసరికి అతిశయోక్తి అలంకారానికి కూడా దారితీస్తుంది. ఎలాంటి అలంకారాలు ప్రయోగించినా పాఠకులకు ఆనందం కలిగించడమే పరమావధిగా కవులు భావిస్తారు. దాదాపు ప్రాచీన కవులుగా ప్రసిద్ధులైన కవులందరిలోనూ ఈ ధోరణి మనకు కనిపిస్తుంది. అష్టాదశ వర్ణన లుండడం కావ్యానికి లక్షణం కనుక దానిని తప్పకుండా తమ కావ్యంలో పాటిస్తారు కవులు. సూర్యుడు అస్తమించినా, చంద్రుడు ఉదయించినా, ప్రకృతిలో ఋతువులకు అనుకూలంగా మార్పులు కలిగినా వాటిని తిలకించి పులకించి పోవడం కవులకు ఆనవాయితీ. ఈ కోవలోనే, స్త్రీలను కూడా అనేక విశేషణాలతో వర్ణించి చెప్పిన సందర్భాలు

శ్రీవత్స ప్రచురణలు, హైదరాబాద్.

★★★

# 10. విష్ణుచిత్తీయము – వైష్ణవభక్తి నిరూపణము

కృష్ణదేవరాయలు

"తెలుగదేల యన్న దేశంబు తెలు గేను
తెలుగు వల్లభుండ, దేలుగొకండ
యెల్ల నృపులు గొలువ నెఱుగవే బాసాడి
దేశభాషలందు తెలుగులెస్స"

క్రీ.శ 14–17 శతాబ్దాల మధ్యకాలంలో దక్షిణ భారతదేశాన్ని ఏక ఛత్రాధిపత్యంగా పాలించిన విజయనగర రాజులలో శ్రీకృష్ణదేవరాయలు అగ్రగణ్యుడు. క్రీ.శ 1509 నుండి 1530 వరకు పరిపాలించిన శ్రీకృష్ణ దేవరాలు పరిపాలనాకాలాన్ని చరిత్రకారులు, సాహిత్యవేత్తలు స్వర్ణయు గంగా భావించారని చెప్పడం అతిశయోక్తి కాదు. గొప్ప పరిపాలనా దక్షుడిగా మాత్రమే కాకుండా రాజనీతిజ్ఞుడిగా, సంగీత, సాహిత్య, కళా రంగాలలో మిక్కిలి మక్కువ కలిగి అనేకమంది కవి పండితులను ఆదరించి తెలుగు సాహిత్యానికి ఎంతో సేవచేసిన బహుముఖ ప్రజ్ఞాశాలిగా కూడా కృష్ణదేవరాయలు కొనియాడబడ్డాడు. 'భువన విజయాన్ని' స్థాపించి అష్టదిగ్గ జాలనే కవులతో సాహిత్య వ్యవసాయం చేసిన గొప్ప ప్రజ్ఞాశాలి శ్రీకృష్ణ దేవరాయలు.

వెలుదండ, వాఙ్మయి, ఆగష్ట్-అక్టోబర్ 1997.

---------------

## 11. కావ్యవ్యాఖ్యలు భాషాభివృద్ధి

### వ్యాఖ్యానం-ఉపోద్ఘాతం:

తెలుగుసాహిత్యంలో వ్యాఖ్యాన సంప్రదాయానికి ఒక ప్రత్యేకత ఉంది. కేవలం కఠిన పదాలకు మాత్రమే అర్థాన్నివ్వడం కాకుండా వాటిలో ఉండే వ్యాకరణాంశాలు వివరించడం కూడా వ్యాఖ్యానంలో భాగంగానే ఉంది. కావ్యంలోని అందచందాలను, చమత్కారాలను తెలియజేస్తూ కవి హృదయాన్ని ఆవిష్కరించడంలో కూడా కావ్య వ్యాఖ్యానాలు ప్రముఖ పాత్ర వహించాయి. కవిని పునరుజ్జీవింపజేసి కావ్య పరమార్థాన్ని పాఠకులకు విశదపరచాలనే క్రమంలో వెలసిన ఈ వ్యాఖ్యానాలను సాహిత్యాభివృద్ధిలో కీలకపాత్ర వహించే విమర్శ, భాషాంతరీకరణల తర్వాత అత్యంత ప్రాధాన్యం ఉన్న అంశంగా మనం భావించవచ్చు.

కావ్యనాటకాలకు వ్యాఖ్యానం రాయడం అనేది ప్రాచీన కాలం నుండీ వాడుకలో ఉన్న అంశమే. వ్యాఖ్యానం అనేది ప్రాచీన సాహిత్యంలో ఒక విశిష్టమైన సాహిత్య విమర్శగా పరిగణించబడింది. కావ్య నాటకా దులకు వ్యాఖ్యానం అనే పేరుతో పాటు వ్యాఖ్య, టీక, టిప్పణి, టుప్పీక, లఘు

# 13. శృంగారనైషధ వ్యాఖ్యలు – విశేషాలు

శృంగారనైషధం ఎనిమిది ఆశ్వాసాల కావ్యం. సంస్కృతంలోని శ్రీహర్ష నైషధాన్ని శ్రీనాథుడు తెలుగులో శృంగారనైషధంగా అనువదించాడు. అందుకే ఆచార్య జీవి సుబ్రహ్మణ్యం గారు శ్రీనాథుని గురించి "శ్రీనాథుడు భావానువాద పద్ధతికి ప్రారంభకుడు. అశేషమనీషి హృదయంగమంగా శబ్దాన్ని అనుసరించీ, అభిప్రాయాన్ని ఉద్దేశించీ, భావాన్ని ఉపలక్షించీ, రసాన్నిపోషించీ, అలంకారాన్ని భూషించీ, ఔచిత్యాన్ని ఆదరించీ, అనౌచిత్యాన్ని పరిహరించీ, మాతృకానుసారంగా చెప్పింది శృంగారనైషధం. మూలంలో కంటే శృంగార రసానికి దీప్తి కలిగించడమే శ్రీనాథుని వ్యక్తిత్వం. గీర్వాణనైషధం తెలుగులో శృంగార నైషధమైంది. కటువైన విద్వౌషధం మధుమిశ్రితమై ఆస్వాద యోగ్యమైంది. నారికేళపాకం కదళీపాకమై సహృదయ సౌముఖ్యాన్ని సంతరించుకొన్నది అని చెప్పారు. ఆంధ్ర సాహిత్యంలో ఒక నూతన అధ్యాయాన్ని ఆరంభించే తర్వాత వచ్చిన అనేక మంది కవులకు మార్గదర్శకుడైన శ్రీనాథుని శృంగారనైషధానికి ప్రధానంగా ఈ క్రింది వ్యాఖ్యలు కనబడుతున్నాయి.

1. కేతవరపు వేంకటశాస్త్రిగారి గూఢార్థ ప్రకాశినీవ్యాఖ్య

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vyasa+Lohita**

* * *